ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :
కొత్తగూడ గార్ల / కురవి దంతాలపల్లి పెద్దవంగర
గంగారం బయ్యారం చిన్నగూడూరు నెల్లికుదురు
కేసముద్రం మరిపెడ నర్సింహులపేట ఇనుగుర్తి

TELTEL/2022/83842
PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :180 | పేజీలు :4 | వెల. 3/-





2

- గ్రామ, పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి సర్పంచులు, కౌన్సిలర్లు పనిచేయాలి.
- గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.
- ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.
- దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.
- 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
- అంకితభావంతో పనిచేసే జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి.
- మంత్రి సీతక్క

## మహిళలు అన్ని రంగాల్లో
# ముందుండాలి

గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్,యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు.దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటితో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

— మహబూబాబాద్, ప్రభాత గమనం



ఉప్పరపల్లిలో నిధుల దుర్వినియోగంపై
## విచారణ జరపాలి
ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

3

## నిధుల దుర్వినియోగం వదంతులు అవాస్తవం
- ఉప్పరపల్లి సర్పంచ్ సునీత కుమారస్వామి

3



## 15 నుంచి ఒంటి పూట బడులు

- భానుడి భగభగల నుంచి విద్యార్థులకు ఊరట
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు

— వివరాలు2వ పేజీలో..

## కవిత సీబీఐ నోటీసులు



- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సమన్లు
- 16న విచారణకు హాజరు కావాలని నోటీస్
- వెనుకాడను.. సీబీఐకి సహకరిస్తా : కవిత

— వివరాలు4వ పేజీలో..

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- గ్రామ, పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి సర్పంచులు, కౌన్సిలర్లు పనిచేయాలి.
- గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.
- ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.
- దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చడానికి కృషి చేయాలి.
- 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
- అంకితభావంతో పనిచేసే జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి.
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

మహబూబాబాద్ మార్చి 12(ప్రభాత గమనం): గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్,యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు.

### అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు.దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటితో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా జరిగిందన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు.మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు. శిక్షణ శిబిరానికి గైర్హాహాజరైన వారికి వారి యొక్క వివరాలు తెలుసుకొని మళ్ళీ తరగతులు నిర్వహించాలని, కలెక్టర్కు సూచించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాలు , పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం,ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్దిదారులకు అందే విధంగా,చొరువ చూపాలి,శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయడం కోసం పక్క ప్రణాళికతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎం.ఎల్.సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామపంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ వైస్ చైర్మన్లు ను ఉద్దేశించి ప్రసంగించి గ్రామాలు పట్టణాల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై సూచనలు సలహాలు ప్రసంగాల ద్వారా అందించారు.అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు సవివరంగా అభివృద్ధిపై తీసుకోవలసిన పనుల గురించి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవిన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మెన్ సూర్నపు సోమయ్య, జెడ్పిసిఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, జిల్లా అధికారులు,మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కు సన్మానం

కేసముద్రం మార్చి 12(ప్రభాత గమనం): కేసముద్రం మున్సిపాలిటీ చైర్మన్ బానోత్ సునీత వెంకన్నను కాట్రపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి పాలనలో కేసముద్రం మున్సిపాలిటీ ని ఉత్తమ మున్సిపాలిటీ గా తీర్చిద్దాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, యాకాంబ్రం, రవీందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నేటితో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు పూర్తి

హైదరాబాద్ మార్చి 12(ప్రభాత గమనం): రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల పరీక్షలు గురువారంతో పూర్తికానున్నాయి. ఈ నెల 14న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, 17న జాగ్రఫీ ఉన్నా వాటికి కొద్దిమంది మాత్రమే హాజరవుతారు. ఇక సెకండియర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల పరీక్షలు కూడా 13న ముగియనున్నాయి. మొత్తం పరీక్షలు ఈ నెల 18న పూర్తవుతాయి. పరీక్షల ఫీజు చెల్లించకపోవడంతో గత నెలలో దాదాపు 200 మంది విద్యార్థులను ప్రాక్టికల్స్‌కు అనుమతించలేదు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారికి ఈ నెల 16 నుంచి ప్రాక్టికల్స్ నిర్వహించాలని ఇంటర్‌బోర్డు షెడ్యూల్ ప్రకటించింది.

## పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- విద్యార్థి నాయకుడు మాళోత్ శాంతికుమార్**



గార్ల మార్చి 12(ప్రభాత గమనం): మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు మాళోత్ శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయగలిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, హెల్త్ చెకప్ అలాగే ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అన్ని ఏర్పాట్లు చేయాలని మాళోత్ శాంతికుమార్ ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు...



## అందరికి ఆరోగ్య రక్ష.. ఆరోగ్య తెలంగాణ..

గార్ల మార్చి 12(ప్రభాత గమనం): ప్రజా పాలన ప్రగతి ప్రాణాళికలో భాగంగా గార్ల మండలం ముల్కనూరు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఆదేశానుసారం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం వైద్య శిబిరాన్ని గురువారం నాడు ప్రారంభించారు.ఈ స్పెషాలిటీ వైద్య శిబిరంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష,స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సంధ్య, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దివ్య, కంటి వైద్యులు డాక్టర్ నవీన, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఈశ్వర్, దంత వైద్య నిపుణులు డాక్టర్ వసుమతి, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ శృతిలు పాల్గొని విజయవంతం చేశారు. 211 మందికి వైద్య పరీక్షలు, 26 మందికి టి హబ్ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్లు లోక్య, సూపర్వైజరులు ఇస్మాయిల్, వెంకటేశ్వర రావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో దశలవారీగా ఈవీలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే లక్ష్యం
- హోం, ఐటీ, పరిశ్రమల శాఖల ప్రతిపాదనలపై బడ్జెట్ ముందస్తు సమీక్ష
- ఎమ్మెస్ఎంఈ (MSME) రంగాలకు పెద్దపీట వేయాలి



ప్రభాత గమనం, హైదరాబాద్ : రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగా లన్న లక్ష్య సాధనలో పోలీస్ శాఖ పాత్ర అత్యంత కీల కమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సచివాలయంలో హోం శాఖతో పాటు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఐటీ, పరిశ్రమల శాఖల ప్రీ-బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, పారిశ్రామికాభివృద్ధిపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శాంతిభద్రతలే పెట్టుబడులకు ఆధారం రాష్ట్రానికి పెద్ద ఎత్తున అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల విషయంలో ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకూడదని హోం శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కదలిక నిరంతరం నిఘాలో ఉండాలని సూచించారు. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని, పోలీస్ శాఖలో పాత వాహనాల స్థానంలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను (EVs) అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**ఎమ్మెస్ఎంఈలకు ప్రోత్సాహం..**

రాష్ట్రవ్యాప్తంగా యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ (MSME) రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించా లని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) పద్ధతిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోవడానికి పారిశ్రామిక ప్రగతి అనివార్యమని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం 41 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లతో (GCCs) తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావే శంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు, సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్, టీజీఐఐసీ ఎండీ శశాంక తదితరులు పాల్గొన్నారు.



# 15 నుంచి ఒంటి పూట బడులు

- భానుడి భగభగల నుంచి విద్యార్థులకు ఊరట
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు

ప్రభాత గమనం, హైదరాబాద్ : తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15వ తేదీ నుంచి పాఠశాల విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయించి ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల దిశగా దూసుకుపోతుండ టంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. యాజమాన్యాలు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తప్పనిసరి. భోజనం ముగిసిన వెంటనే విద్యార్థులు ఇంటికి వెళ్లేలా ఉండాలి.

**పదోతరగతి పరీక్షా కేంద్రాలకు మినహాయింపు**

పదోతరగతి పరీక్షలు జరిగే పాఠశాలల విషయంలో విద్యాశాఖ ప్రత్యేక సూచనలు చేసింది. పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లు మాత్రం పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి. మిగిలిన రోజుల్లో సాధారణ పాఠశాలల మాదిరిగానే ఉదయం వేళల్లోనే తరగతులు ఉంటాయి. ఈ మార్పులను గమనించి విద్యార్థులు, ఉపాధ్యాయులు తదనుగుణంగా సిద్ధం కావాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను తుచ తప్పకుండా అమలు చేయాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు (డీఈవో) ఆదేశాలు అందాయి. ప్రైవేటు పాఠశాలలు సైతం నిర్ణీత సమ యాలనే పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని సూచించింది.

## నిధుల దుర్వినియోగం వదంతులన్నీ అవాస్తవం..

**- సర్పంచ్ సునీత కుమారస్వామి**

కేసముద్రం మార్చి12(ప్రభాత గమనం): ఉప్పరపల్లి గ్రామంలో నిధుల దుర్వినియోగంపై వస్తున్న వదంతులన్నీ అవాస్తవమని గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి అన్నారు. అవాస్తవా లను ప్రచారం చేస్తూ నా గౌరవానికి ఆటంకం కలిగి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతి ఎనిమిది మంది సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి వేతనాలు ఇవ్వడం కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి కార్యదర్శి నోట్ ఫైల్ ద్వారా డ్రా చేసి నగ దును జీతాల రూపంలో సిబ్బందికి చెల్లించామని పేర్కొన్నారు. ఇట్టి నిధులను తాము వాడుకున్నామంటూ ఆరోపణలు చేస్తూ, ఒక మహిళా సర్పంచ్ నైనా తన గౌరవవానికి భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## ఉప్పరపల్లిలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

కేసముద్రం మార్చి 12(ప్రభాత గమనం): ఇటీవల ఉప్పరపల్లి గ్రామపంచాయతీకి 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన నిధులు దుర్విని యోగం అయ్యాయని వాటిపై సమగ్ర విచారణ జరపాలని గురువారం ఎంపీడీవో కలెక్టర్ కార్యా లయంలో కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పరపల్లి గ్రామ అభివృద్ధికి ఫిబ్రవరి, మార్చి నెలలో రూ. 14,70,000 నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులను సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి కలిసి గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుం డానే రూ. 10,25,000 కాజేశారని ఆరోపిం చారు. గ్రామసభ నిర్వహించి ఏ పనులకు ఎన్ని నిధులను ఖర్చు చేశారో ప్రజల సమక్షంలో తెలు పకుండా గ్రామసభ తీర్మానాలు చేయకుండా



నిధులను మింగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన నిధుల దుర్వినియో గంపై వెంటనే సమగ్ర విచారణ జరపాలని ఉన్న తాధికారులను కోరారు. కార్యక్రమంలో తండా సంపత్, తండా వేంకటేశ్వర్లు, పలుస వెంకన్న, కంచ భద్రయ్య, బోనగిరి వీరన్న, కోమాకుల రమేష్, మెండె వెంకన్న, అడప రమేష్, మెండె శ్రీను, తిరుగుడు వీరస్వామి, మంద విక్రమ్ తదిత రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

కేసముద్రం మార్చి 12(ప్రభాత గమనం) : విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన పెంచేందుకు కేసముద్రం శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పర్యవేక్షణలో ఆ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మల్యాలలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యానవన పరి శోధనా కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేల పరీక్ష (సాయిల్ టెస్ట్) ప్రాధాన్యత, రసాయన ఎరువుల వినియోగాన్ని ఎలా తగ్గించాలి, సేంద్రియ వ్యవసాయాన్ని ఎలా పెంపొందించాలి అనే అంశాలపై నిపుణులు అవగా హన కల్పించారు.ఈ పర్యటనలో భాగంగా వ్యవసాయ నిపుణులు విద్యార్థులకు పంటల సాగులో నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరిం చారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల పంటల దిగుబడి మెరుగుపడటంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్న పలు ప్రయోగా లను ఆసక్తిగా పరిశీలించి నిపుణులను ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎనిమి దవ తరగతి విద్యార్థులతో పాటు మార్గదర్శక ఉపా ధ్యాయులు అబ్దుల్ హఫీజ్, సుభాష్ పాల్గొన్నారు.



శుక్రవారం
13.03.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# ఎమ్మెల్యే ఫిరాయింపుల కేసు క్లోజ్!

- అనర్హత పిటిషన్లపై స్పీకర్ తరపు అడ్వొకేట్ అభిషేక్ మను సింఘ్వి వాదన
- కేసు కొనసాగించాల్సిన అవసరం లేదని వ్యక్తీకరణ
- వాదనలతో ఏకీభవించి కేసు కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం



ప్రభాత గమనం, న్యూఢిల్లీ : తెలంగాణ రాజకీయాల్లో అలజడి సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం ఈ మేరకు తుది తీర్పును ప్రకటించింది. అసెంబ్లీ స్పీకర్ ఇప్పటికే ఈ అంశంపై విచారణ జరిపి తగిన నిర్ణయం తీసుకున్నట్లు స్పీకర్ తరపు అడ్వొకేట్ అభిషేక్ మను సింఘ్వి అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. స్పీకర్ కార్యాలయం పిటిషన్లను పరిష్కరించినందున ఇక విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, అభిషేక్ మను సింఘ్వి వాదనలతో జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. స్పీకర్ ఇప్పటికే ఈ వ్యవహారంపై తుది నిర్ణయం తీసుకున్నందున, ఇక ఈ పిటిషన్లపై విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించిన కోర్టు విచారణ ముగిసినట్లేనని ప్రకటించింది. అదేవిధంగా 2 రోజుల్లో స్పీకర్ తన తీర్పు కాపీలు ఫిర్యాదుదారులకు ఇవ్వాలన్న సుప్రీంకోర్టు పేర్కొంది.

### - న్యాయస్థానంలో ముగిసిన వివాదం

అసెంబ్లీ స్పీకర్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు. ఈ వాదనలతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. స్పీకర్ తీసుకున్న తీర్పు ప్రతిని రెండు రోజుల్లోపు ఫిర్యాదుదారులకు అందజేయాలని ఆదేశించింది. దీంతో న్యాయపరంగా ఈ వివాదానికి అత్యున్నత న్యాయస్థానంలో తెరపడింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం తెలంగాణలో పెను సంచలనంగా మారింది. స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ గులాబీ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే స్పీకర్ తాజాగా అన్ని పిటిషన్లను కొట్టివేయడం.. దానికి కోర్టు కూడా ఆమోదం తెలపడంతో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రతిపక్ష పార్టీ తదుపరి ఎలాంటి కార్యాచరణ చేపడుతుందనే అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. అయితే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ తదుపరి ఎలాంటి స్టెప్ వేయబోతుందనేది ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది.

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు మృతి
- లచ్య తండా వద్ద బైక్ ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం



ప్రభాత గమనం, మరిపెడ : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పరిధిలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని లచ్య తండా వద్ద అతివేగంగా వచ్చిన ఒక గుర్తు తెలియని వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు మృతులను గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్, బిక్షం అని పోలీసులు గుర్తించారు. స్థానికుల సమాచారం ప్రకారం.. ఉదయ్ కిరణ్, బిక్షం తమ బైక్‌పై ప్రయాణిస్తుండగా లచ్య తండా సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వీరిని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. ప్రమాద ధాటికి బైక్ నుజ్జునుజ్జు అవ్వగా, మృతులిద్దరూ రక్తపు మడుగులో పడి ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న మరిపెడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీసీ టీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇద్దరు యువకుల మరణంతో గాలివారిగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కల్వకుంట్ల కవిత సీబీఐ నోటీసులు

- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సమన్లు
- 16న విచారణకు హాజరు కావాలని నోటీస్



ప్రభాత గమనం, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి గురువారం సీబీఐ అధికారులు చేరుకున్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఆమెకు సమన్లు అందజేశారు. ఈ కేసులో సీబీఐ చేసిన అభియోగాలు నిరాధారమంటూ ఇటీవల ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ వెంటనే ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలని కోరుతూ అధికారులు తాజాగా కవితకు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదీన అధికారుల ముందు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

### - నేను వెనకాడను: కవిత

సీబీఐ నోటీసులు అందజేసిన అనంతరం కవిత సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘంగా స్పందించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో తనపై వచ్చిన ఆరోపణలన్నీ కల్పితాలని ఆమె మరోసారి స్పష్టం చేశారు. చార్జ్ షీట్‌లో పేర్కొన్న అంశాలను గతంలోనే రౌజ్ అవెన్యూ కోర్టు తప్పు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దర్యాప్తు సంస్థ తీరును కోర్టు ఆక్షేపించిందని ఆమె పేర్కొన్నారు. విచారణాధికారి వైఖరిపై విచారణ జరపాలని కోర్టు చెప్పడం తన నిజాయితీకి నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందిన నోటీసులను తన న్యాయ నిపుణుల బృందం పరిశీలిస్తోందని కవిత వెల్లడించారు. చట్టంపై తనకు అపారమైన గౌరవం ఉందని చెప్పారు. దర్యాప్తు సంస్థలు ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. సత్యం తన పక్షాన ఉన్నంత వరకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాజకీయ కుట్రల భాగంలోనే తనకు పదే పదే నోటీసులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఐదు నెలల పాటు తీహార్ జైలులో ఉండి వచ్చిన తనను ఏ శక్తులు భయపెట్టలేవని కవిత ఘాటుగా స్పందించారు. కేసు విచారణలో భాగంగా అధికారులకు తాను సంపూర్ణంగా సహకరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజ సక్సెస్ చేయాలి

కేసముద్రం మార్చి 12(ప్రభాత గమనం) : కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమంను విజయవంతం చేయాలని కాట్రపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గురువారం ఓ ప్రకటనలో కోరారు. రేపటి భావితరాల యువత, యువకులు విద్యావంతులు మేధావులు అందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని యువత వారి ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారి ఆశయ సాధనలో ముందుకు పోవాలని, ముఖ్య ఉద్దేశంతో అందరి సహాయ సహకారాలతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
శుక్రవారం ఉదయం 10 గంటలకు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు తహసీల్దార్, ఎంపిడిఓ,ప్రజా ప్రతినిధులు, కేసముద్రం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, కేసముద్రం మండల పోలీసు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కేసముద్రం మండల నాయకులు, అన్ని పార్టీల పెద్దలు, నాయకులు అన్ని ప్రజా సంఘాల నాయకులు, పెద్దలు, విద్యార్థి సంఘాల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి,మాల మహానాడు, లంబాడి హక్కుల పోరాట సమితి పెద్దలు, నాయకులు, విద్యావంతులు, మేధావులు, కవులు,కళాకారులు ఉద్యమకారులు, అంబేద్కర్ వాదులు హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.



# అంకితభావంతో పని చేస్తాం

### - మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత

కేసముద్రం మార్చి 12(ప్రభాత గమనం): తమ హక్కులు,బాధ్యతలు, చట్టాలను తెలుసుకుని అంకితభావంతో ప్రజలకు సేవచేస్తామని మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత అన్నారు. గురువారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమానికి వార్డ్ కౌన్సిలర్ ల తో ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ఒక మహత్తర కార్యక్రమాన్ని తీసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి సహాయం చేయలేదని తెలిపారు. పది అంశాలపై గ్రామస్థాయి నుంచి మొదలు, మున్సిపల్,మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిల వరకు ఏ విధంగా ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాల అమలు, నిధుల సమీకరణ, హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధరావత్ కిషోర్,పావిరాల శరత్,పురం రాజమణి,మేకల శారద,వేముల భారతి,కనుకల సుభద్ర,తరాల వీరేష్,అగే రాము,భానోత్ విజయ, భానోత్ అరుణ, వల్లందాసు ఉమా తదితరులు పాల్గొన్నారు.

Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra